నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

ఆదివారం 10 డిసెంబర్ 2023
SUNDAY, DECEMBER 10, 2023 | HYDERABAD | పేజీలు : 8 PAGES





తొలి సామాజిక మాధ్యమం అమెచ్యూర్

ఫేస్‌బుక్, వాట్సాప్ లేని రోజుల్లోనే సమాచార మార్పిడి వ్యవస్థ
రెండో ప్రపంచ యుద్ధంలోనూ అమెచ్యూర్ రేడియో సేవలు
8








## దైవ సాక్షిగా ప్రమాణం చేసి..

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రొటెం స్పీకర్‌గా ఎంఐఎంకు చెందిన చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ వారితో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం చేస్తున్న గ్రేటర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, సబితాఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్

5

# ఉచితంగా.. బస్సెక్కి


అతివల్లో వెల్లివిరిసిన ఆనందం..
లోపలి పేజీల్లో..


## మహాలక్ష్మి అమల్లోకి..

## నగరంలో 2600 సిటీ బస్సుల్లో వినియోగం

### మహాలక్ష్మితో పాటు ఆరోగ్య శ్రీ పరిమితి పెంపు పథకం ప్రారంభం

### పేదలకు మరింత అందనున్న నగదు రహిత చికిత్సలు



సంతోషం వ్యక్తం చేస్తున్న యువతులు

**రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు** ప్రయాణ సౌకర్యానికి నిర్దేశించిన మహాలక్ష్మి పథకం శనివారం మధ్యాహ్నం నుంచి అమల్లోకి వచ్చింది. దీంతో మహిళల్లో ఆనందం వెల్లివిరిసింది. నగరవ్యాప్తంగా మొదటి రోజు పెద్ద సంఖ్యలో అతివలు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకున్నారు. మొత్తం 2600 సిటీ బస్సుల్లో 'జీరో టికెట్'తో ప్రయాణించారు. గ్రేటర్ పరిధిలో ప్రతి రోజూ సుమారు ఆరు లక్షల మంది ఆడబిడ్డలు ఈ పథకాన్ని ఉపయోగించుకునే అవకాశముందని అధికారులు అభిప్రాయపడ్డారు. జీరో టికెట్‌తో రోజులో ప్రయాణ చార్జీలు కనీసం రూ.100 నుంచి రూ. 150 వరకు మిగిలే అవకాశాలు ఉన్నాయన్నారు. అంతకుముందు అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి మహాలక్ష్మి పథకంతో పాటు ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచే మరో పథకాన్ని ప్రారంభించారు. ఇందులోభాగంగా గాంధీ వైద్యశాలలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, శామీర్‌పేట సామాజిక ఆరోగ్య కేంద్రంలో మేడ్చల్ కలెక్టర్ గౌతమ్ ఈ రెండు పథకాలను ప్రారంభించారు. రూ. 10 లక్షలకు పెంచిన ఆరోగ్య శ్రీతో జిల్లాలో ఉన్న 27 ప్రభుత్వ వైద్యశాలలతో పాటు 56 ప్రైవేటు ఆస్పత్రులు, 85 పీహెచ్‌సీల్లో మొత్తం 1672 రకాల వైద్య సేవలను ఉచితంగా పొందవచ్చని హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ తెలిపారు.

- సిటీబ్యూరో, డిసెంబర్ 10 (నమస్తే తెలంగాణ)



ఉచిత బస్సు ప్రయాణం.. అతివల ఆనందం



గాంధీ వైద్యశాలలో మహాలక్ష్మి, ఆరోగ్య శ్రీ పరిమితి పెంపు పథకాల ప్రారంభోత్సవంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఆస్పత్రి సూపరింటెండెంట్ రాజారావు , ఆర్టీసీ అధికారులు